సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

సోమవారం, జూన్ 10, 2024

డిజిటల్



## వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణం

# మోదీ అనే నేను

- నెహ్రూ తర్వాత హ్యాట్రిక్ ప్రధానిగా రికార్డు
- 72 మంది మంత్రుల ప్రమాణ స్వీకారం
- 30 మందికి కేబినెట్ హోదా
- తెలంగాణ నుంచి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి అవకాశం
- ఏపీ నుంచి రామ్మోహన్, పెమ్మసాని, శ్రీనివాస్ వర్మకు చోటు
- హాజరైన మాల్దీవులు, శ్రీలంక, బంగ్లాదేశ్, మారిషస్, భూటాన్, సీషెల్స్ దేశాధినేతలు

3లో

- విపక్ష నేతగా మల్లిఖార్జున ఖర్గే హాజరు
- నో ఫ్లయింగ్ జోన్ గా ఢిల్లీ
- సీసీ కెమెరా, డ్రోన్లతో నిరంతర నిఘా
- రాష్ట్రపతి భవన్ చుట్టూ మూడంచెల భద్రత
- అట్టహాసంగా ప్రమాణ స్వీకారణోత్సవం

# కేంద్రమంత్రిగా బండి సంజయ్

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి
- మొదటిసారి మోదీ కేబినెట్లో చోటు
- హిందీలో ప్రమాణం చేసిన బండి సంజయ్

2లో



# కేంద్రమంత్రిగా బండి సంజయ్



## ప్రమాణం చేయించిన రాష్ట్రపతి

**తెలంగాణ ప్రభ, ఢిల్లీ :** కేంద్రమంత్రిగా కరీంనగర్ ఎంపీ, తెలంగాణ బీజేపీ నేత బండి సంజయ్ ప్రమాణం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము ఆయన చేత ప్రమాణం చేయించారు. కరీంనగర్ నుంచి ఆయన వరుసగా రెండోసారి గెలుపొందారు. 2019లో సమీప బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌పై 89వేల మెజార్టీతో గెలిచిన సంజయ్... ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావుపై 2.25 లక్షల భారీ మెజార్టీతో గెలిచారు. తొలిసారి ఆయనకు కేంద్రమంత్రివర్గంలో చోటు దక్కింది. బండి సంజయ్ హిందీలో ప్రమాణం చేశారు.

### గతంలో చేపట్టిన బాధ్యతలు..

- బాల్యం నుంచే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో స్వయం సేవకుడిగా..
- అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ లో పట్టణ కన్వీనర్,పట్టణ ఉపాధ్యక్షునిగా,రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా..
- ది కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లో రెండు పర్యాయాలు (1994-1999: 1999-2003) డైరెక్టర్ గా..
- బీజేపీ జాతీయ కార్యాలయం,ఢిల్లీ లో ఎన్నికల ప్రచార ఇంచార్జ్ గా..
- భారతీయ జనతా యువమోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి,పట్టణ అధ్యక్షునిగా,స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా,నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, జాతీయ కార్యదర్శిగా సేవలందిస్తూ కేరళ,తమిళనాడు ఇంచార్జి గా బాధ్యతలు చేపట్టారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా కూడా పని చేశారు.
- ఎల్.కె అద్వానీ సురాజ్ రథ యాత్రలో వాహన ఇన్ చార్జి
- కరీంనగర్ నగర పాలక సంస్థగా ఏర్పడిన తర్వాత మొట్ట మొదటిగా 48వ డివిజన్ నుండి బీజేపీ కార్పొరేటర్ గా,రెండోసారి అదే డివిజన్ నుండి భారీ మెజారిటీ తో హ్యాట్రిక్ విజయం
- వరుసగా రెండు పర్యాయాలు కరీంనగర్ నగర బీజేపీ అధ్యక్షుడు
- 2014 సాధారణ ఎన్నికల్లో కరీంనగర్ శాసనసభ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి,52,000 వేల పై చిలుకు ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచారు
- 2019 ఎన్నికల్లో తిరిగి బీజేపీ తరుపున కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసి 66009 ఓట్లను సంపాదించి రెండో స్థానంలో ఉండగా,రాష్ట్రంలో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థుల్లో ప్రథమ స్థానం లో నిల్చున్నారు.
- 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి,టీఆర్ఎస్ కంచుకోటను బద్దలు కొట్టి 96వేల పైచిలుకు ఓట్లతో ఘనవిజయం సాధించారు.
- 2019 ఓబీసీ వెల్ఫేర్ పార్లమెంట్ కమిటీ మెంబర్ గా నియామకం
- 2019 అర్బన్ డెవలప్మెంట్ పార్లమెంట్ కమిటీ మెంబర్ గా నియామకం
- 2019 టొబాకో బోర్డు మెంబర్ గా నియామకం
- 2019 మైనారిటీ అఫైర్స్ స్టేట్ లెవెల్ కమిటీ మెంబర్ గా నియామకం
- 2020 ఎయిమ్స్ బీబీనగర్ బోర్డు మెంబర్ గా నియామకం
- 2020 బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియామకం
- 2023 బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి గా నియామకం
- 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 89000 ఓట్లు సాధించారు
- 2024 జాతీయ కిసాన్ మోర్చ ఇంఛార్జి గా నియామకం
- 2024 పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ ఎంపీగా 2 లక్షల 25 వేలకుపైగాట ఓట్ల మెజారిటీతో గెలుపు

పేరు : బండి సంజయ్‌కుమార్
పుట్టిన తేదీ : 11-7-1971
తల్లిదండ్రులు : (కీ.శే.బండి నర్సయ్య) - శకుంతల
అక్క : శైలజ
అన్నలు : శ్రవణ్ కుమార్, సంపత్ కుమార్
భార్య : బండి అపర్ణ (ఎస్‌బీఐ ఉద్యోగిని)
పిల్లలు : సాయి భగీరత్, సాయి సుముఖ్
మతం : హిందువు
కులం : మున్నూరుకాపు, (బి.సి.-'డి')

ప్రస్తుత బాధ్యతలు..

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి
కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు

## బండి సంజయ్‌కుమార్

# అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు తన ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. 2003–04 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 20 ఏళ్ళ తరువాత మొదటి సారిగా కలుసుకున్నారు. సుమారు 40 పూర్వ విద్యార్థులు ఆప్యాయ పలకరింపులతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మం, కనకయ్య, సత్యం,భూపతి, అనురాధ, అరుణ, అరుంధతి,స్వప్న, కార్యక్రమ నిర్వహకులు బాలకృష్ణ, సాధుల్, అనిల్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.





**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** హత్నూర మండల పరిధిలోని మల్కాపూర్ శివారులో గల కేఎల్ఎం ఫంక్షన్ హాల్లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల అప్పటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమ్మేళనానికి తమను విద్యార్థులు గుర్తించి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు వెంకట కిష్టయ్య, ఉపాధ్యాయులు అంజయ్య, నరసింహశర్మ, రఘునాథ్‌రెడ్డి, లీలావతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని హై స్కూల్ 2003–04 పోతంగల్ ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో విద్య ఉద్యోగ, వ్యాపారంలో స్థిరపడిన వారందరూ కలిసి చిన్ననాటి చదువుకున్న పోతంగల్ హై స్కూల్‌కు చేరుకొని ఒకరిని ఒకరు ఆప్యాయతంగా పలకరించుకున్నారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారందరూ కలిసి ఉత్సాహంగా.. ఉల్లాసంగా.. ఆడారు పాడారు. ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి వారికి ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలలో సహపంక్తి భోజనాలు కలిసి చేశారు.



# మోదీ అనే నేను..



- వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణం
- నెహ్రూ తర్వాత హ్యాట్రిక్ ప్రధానిగా రికార్డు
- 72 మంది మంత్రుల ప్రమాణ స్వీకారం
- 30 మందికి కేబినెట్ హోదా
- తెలంగాణ నుంచి కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు అవకాశం
- ఏపీ నుంచి రామ్మోహన్, పెమ్మసాని,శ్రీనివాస్ వర్మకు చోటు
- హాజరైన మాల్దీవులు, శ్రీలంక, బంగ్లాదేశ్,మారిషస్, భూటాన్, సీషెల్స్ దేశాధినేతలు
- విపక్ష నేతగా మల్లిఖార్జున ఖర్గే హాజరు
- నో ఫ్లయింగ్ జోన్ గా ఢిల్లీ
- సీసీ కెమెరా, డ్రోన్లతో నిరంతర నిఘా
- రాష్ట్రపతి భవన్ చుట్టూ మూడంచెల భద్రత
- అట్టహాసంగా ప్రమాణ స్వీకారణోత్సవం

**తెలంగాణ ప్రభ, ఢిల్లీ :** భారత ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం రాష్ట్రపతి భవన్ లో నిర్దేశిత సమయం సాయంత్రం 7:15 గంటలకు మోదీతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయించారు.వరుసగా మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ.. నెహ్రూ తర్వాత వరుసగా హ్యాట్రిక్ సాధించిన ప్రధానిగా సరికొత్త రికార్డు సొంతం చేసుకున్నారు. మోదీ, అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తో సహా 72 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో 30 మందికి కేబినెట్ హోదా దక్కనుంది. తెలంగాణ నుంచి కిషన్ రెడ్డికి మరోమారు అవకాశం దక్కగా.. బండి సంజయ్ తొలిసారి కేబినెట్ లో చోటు దక్కించుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ నుంచి రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస్ వర్మలు అవకాశం చేజిక్కించుకున్నారు. విపక్ష నేత హోదాలో మల్లిఖార్జున ఖర్గే పాల్గొనగా.. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు సహా దేశ, విదేశాల నుంచి భారీ సంఖ్యలో అతిథులు హాజరయ్యారు.రాష్ట్రపతి భవన్ ఫోర్ కోర్ట్ లో ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా సాగింది.

### హ్యాట్రిక్ ప్రధానిగా మోదీ..

ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ వరుసగా మూడు సార్లు బాధ్యతలు స్వీకరించి సరికొత్త చరిత్రకు నాంది పలికారు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో నెహ్రూ వరుసగా మూడుసార్లు ప్రధాని కాగలిగితే.. మళ్లీ ఇప్పుడే హ్యాట్రిక్ ప్రధాని రికార్డు సాధ్యమైంది.దేశ చరిత్రలో నెహ్రూ ఒక్కడి పేరిటే ఆ చరిత్ర ఉంది. కానీ, నరేంద్ర మోదీ నాయకత్వంలో రికార్డును తిరగరాస్తూ.. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.

### సామాజిక సమీకరణం..

కేంద్ర మంత్రి పదవుల కేటాయింపులో మోదీ ప్రభుత్వం పక్కాగా సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకుంది. అందుకు అనుగుణంగానే మంత్రి పదవులను కేటాయించింది. ఎస్సీలు 10, ఎస్టీలు 5, మైనార్టీలు 5, ఓబీసీలు 27 మందికి అవకాశం కల్పించారు. మొత్తం 72 మంది ప్రమాణం చేయగా.. 47 మంత్రి పదవులు సామాజిక వర్గాలకే చెందాయి. మిత్ర పక్షాలకు 11 అమాత్య పదవులను కట్టబెట్టారు.


### అనుభవ సారం..

ప్రస్తుత కేబినెట్ లో 72 మందిలో మెజార్టీ మంత్రులకు ఇంతకుముందు కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రులుగా చేసిన అనుభవం సొంతం. 43 మంది కేంద్ర మంత్రులుగా బాధ్యతలు నిర్వహించారు. వీరిలో మెజార్టీ మూడు పర్యాయాలు అమాత్యులుగా బాధ్యతలు నిర్వహించిన అనుభవం సొంతం. మరో 23 మంది రాష్ట్ర మంత్రులుగా బాధ్యతలు నిర్వహించిన వారు ఉన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో మాజీ సీఎంలు కూడా ఉన్నారు. శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ లాల్ ఖట్టర్, జీతన్ రాం మాంఝీ, రాజ్ నాథ్ సింగ్ లు ముఖ్యమంత్రిగా గతంలో బాధ్యతలు నిర్వహించారు.



### మూడంచెల పటిష్ట భద్రత..

రాష్ట్రపతి భవన్ కు వెళ్లే అన్ని రహదారులను పోలీసులు పూర్తిగా తమ ◌ాధీనంలోకి తీసుకున్నారు. సాధారణ ట్రాఫిక్ ను ఇతర రోడ్ల మీదుగా మళ్లించారు. సెంట్రల్ ఢిల్లీ మొత్తం పోలీసుల అదుపులోకి వచ్చింది. నో ఫ్లై జోన్ గా ప్రకటించిన ఢిల్లీ పోలీసులు మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలకు స్వాగతం పలికేందుకు లోక్ సభ తరపున ఇప్పటికే ఎయిర్ పోర్టులో స్పెషల్ కార్యాచరణను రూపొందించారు. విదేశాల నుంచి అతిథులు హాజరయినందున మొత్తం నగరంలో ఆది, సోమవారాలను నో ఫ్లై జోన్ ఆంక్షలు అమలవుతాయని, డ్రోన్ లు సహా అన్నింటిపైనా నిషేధం విధించినట్టు డీసీపీ ప్రశాంత్ గౌతమ్ తెలిపారు.



### ప్రత్యేక అతిథులుగా లోకో పైలెట్లు..

మోదీ ప్రమాణ స్వీకారానికి ప్రత్యేక అతిథులుగా పది మంది రైల్వే లోకో పైలెట్ లను ఆహ్వానించారు. షోలాపూర్ వందేభారత్ ట్రెయిన్ పైలట్ సురేఖా యాదవ్ సహా మరో మహిళా లోకో పైలట్, మరో ఎనిమిది మంది లోకో పైలట్ లు హాజరయ్యారు. సుప్రీం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ, రజినీ కాంత్, పలువురు ఎన్డీయే నేతలు, ఎంపీలు, పలురాష్ట్రాల సీఎంలు, ప్రముఖులు భారీ ఎత్తున హాజరయ్యారు. దేశ, విదేశాల నుంచి దాదాపు ఎనిమిది వేల మంది అతిథులుగా తరలివచ్చారు. ప్రమాణ స్వీకారం జరుగుతున్నంత సేపు రాష్ట్రపతి భవన్ చుట్టూ నినాదాలతో మార్మోగాయి. ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసే ముందు జాతీయ గీతానికి పెద్ద ఎత్తున స్పందన లభించింది.

### విదేశీ అతిథులు..


ప్రమాణ స్వీకారోత్సవానికి విదేశీ అతిథులు హాజరయ్యారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘె, నేపాల్ ప్రధాన మంత్రి పుష్ప కమల్ దహల్ ప్రచండ, భూటాన్ ప్రధానమంత్రి షెరింగ్ టోబ్ గే, మాల్దీవులు అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు, మారిషస్ ప్రధాన మంత్రి ప్రవింద్ కుమార్ జుగ్నౌథ్, సీషెల్స్ వైస్ ప్రెసిడెంట్ అహ్మద్ అఫీఫ్, బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.





## కోటగిరి అభివృద్ధికి కృషి చేయాలి : పుప్పాల అభిషేక్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్‌కు, ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ అలీని బాన్సువాడ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుప్పాల అభిషేక్ మార్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి ఉమ్మడి మండలాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయనకు కోరారు.



## బాలాజీ ఆలయంలో 19 వార్షికోత్సవ పూజలు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలో కలియుగ అధిపతి వైకుంఠ క్షేత్ర పాలకుడిగా పిలువబడే శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల కొంగుబంగారమై విరాజిల్లుతున్నారు.ఆ దేవదేవుడి ఆలయం నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట జరిపి 19 సంవత్సరాలు పూర్తి కావడంతో, ప్రతి ఏటా బాలజి ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు వార్షికోత్సవన్ని ఘనంగా నిర్వహిస్తారు. శ్రీబాలాజీ ఆలయ పునర్నిర్మాణం పనులు 2002 లో ప్రారంభం అయి 2005లో అధ్భుతంగా నిర్మాణం పూర్తి చేసుకుని బాలాజీ ఆలయం ప్రారంభించారు. ఈ ఆలయాన్ని శ్రీశ్రీశ్రీ హంపీ విరూపాక్ష విద్యరణ్యా పీఠాధిపతి భారతి స్వామి విగ్రహ ప్రతిష్ఠ జరిపారు. పద్మావతి, వేంకటేశ్వర స్వామి, గోదాదేవి విగ్రహాల ప్రతిష్ఠపనలతో ఆలయంలోని నిత్యపూజలు, భక్తుల దర్శనాలు చేస్తూ తుంటారు.వార్షికోత్సవ వేడుకలను ఆది, సోమ రెండూ రోజులు విష్వక్సేనుడి ఆరాధన, పుణ్యాహవాచనం, పల్లకి సేవ, హోమంతో వార్షిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూర్తి కుంభారాధన, ధ్వజారోహణం, విష్ణు సహస్త్ర పారాయణం, పూర్ణాహుతి, బలి హరణం, మంగళశాసనం, ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తారు.సామూహిక లక్ష్మి కుంకుమార్చన, సాయంత్రం వేంకటేశ్వరస్వామి కల్యాణం, మహాపూర్ణాహుతి, చక్రస్నానం, ధ్వజావరోహణం, సప్తావరణాలు జరుపుతారు .రెండూ రోజుల పాటు ఆధ్యాత్మిక వాతావరణంలో వార్షికోత్సవం నిర్వహించేందుకు గ్రామస్తులు, పెద్దలు అన్నీ ఏర్పాట్లును పూర్తి చేశారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలతో పూల తోరణాలతో అందంగా బాలాజీ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు అలంకరించారు.

# బహుళ పార్టీ వ్యవస్థ - ప్రజాస్వామ్యానికి అవస్థ

భారత రాజ్యాంగంలోని ప్రాతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 29 ఏ రాజకీయ పార్టీల నమోదు గురించి తెలుపుతుంది. భారతదేశంలో బహుళ పార్టీ వ్యవస్థ అమల్లో ఉంది. 2023 నాటికి దేశంలో 6 జాతీయ పార్టీలు, 56 ప్రాంతీయ పార్టీలు, 2796 గుర్తింపు పొందని పార్టీలు ఉన్నాయి. బహుశా ప్రపంచంలో ఇన్ని పార్టీలు ఏ దేశంలో లేకపోవచ్చు.

అమెరికా, బ్రిటన్ మరియు యూరప్ ఖండంలో చాలా దేశాలలో ద్విపార్టీ వ్యవస్థ ఉంది. రష్యా, చైనా లాంటి కమ్యూనిస్టు దేశాలు ఏక పార్టీ వ్యవస్థను కలిగి ఉన్నాయి. తక్కువ పార్టీలు గల దేశాలు అభివృద్ధిలో త్వరితంగా ముందుకు సాగుతున్నాయి. తక్కువ సంఖ్యలో పార్టీలు ఉన్నచోట రాజకీయ స్థిరత్వం ఉంటుంది. జాతి ప్రయోజనాలు, సమగ్రత,సార్వభౌమాధికార విషయములో సత్వర నిర్ణయాలకు అవకాశం ఉంటుంది.

విశాలమైన భారతదేశం చిన్న చిన్న రాజ్యాలుగా విడిపోవడం వల్లనే, మనం పరాధీనంలోకి వెళ్ళామని, చరి త్ర చెబుతున్న వాస్తవం. నిజానికి ఈ దేశం పై దండ యాత్ర చేసిన వారెవరు భారత దేశపు మొత్తం సైన్యం కంటే బలవంతులు కాదు. దేశంలోని రాజ్యాలు అంతః కలహాలతో కొట్టుకోవడం, అస్థిర, అనైక్య స్థితిలో ఉండడం వల్లనే సార్వభౌమాధికారం కోల్పోయాము. దాదాపు వేయి సంవత్సరాలు బానిసత్వం, అణచివేతకు గురి అయినాము. కానీ చరిత్ర నుండి మనం ఇప్పటివరకు గుణపాఠం నేర్చుకోలేక పోయినాము. రాజ్యం గాన్ని రూపొందించే సమయంలో కూడా బహుళ పార్టి వ్యవస్థలోని అనర్థాలు రాజ్యంగ కర్తలు గుర్తించక పోవటం శోచనీయం.

జాతి, తెగ, ప్రాంత భాష మొదలగు భావోద్వేగాలను రెచ్చగొట్టడం ద్వారా, కొన్ని కుటుంబ, ప్రాంతీయ, రాజకీయ పార్టీలు అధికారాన్ని చేజిక్కించుకుంటున్నాయి. ఇలాంటి పార్టీలు అభివృద్ధి కంటే ఎక్కువ స్థాయిలో అవినీతిలో కూరుకుపోయాయి. ప్రజలను కుల,మత రిజర్వేషన్లు,పేదరికం, నిరుద్యోగం అనే




అంశాల చట్రంలోనే పరిమితం చేశాయి. ఒకరకంగా మానసిక బలహీనులుగా మార్చాయి. అందుకే జైలులో ఉండే ఆర్థిక నేరగాళ్లు, తీవ్రవాదులు, సంఘ విద్రోహులు గెలవగలుగుతున్నారు.కానీ, అఖిలభారత సివిల్ సర్వీసు అధికారులు, మేధావులు గెలవలేక పోతున్నారు. అబద్ధాలను పదేపదే ప్రచారం చేయటం,సంక్షేమ కార్యక్రమాల పేరిట ఉచితాలను అలవాటు చేసి, ప్రజలను దుర్భలులుగా, సోమరిపోతులుగా తయారు చేశారు. జనగణనలో కులగననను చే ర్చి సామాజిక విచ్ఛిన్నతకు ప్రయత్నిస్తున్నారు. మెజారి టీ ప్రజల హక్కులను హరిస్తూ, మైనారిటీలను బుజ్జగిం చడమే సెక్యులరిజం అని ప్రజల మెదళ్లను కలుసితం చేసేశారు. ప్రాంతీయ పార్టీలు ఐఐటీ, ఎన్ఐటీ, ఏఐఐఎంఎస్‌ల గురించి మాట్లాడవు. అలాంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల సంఖ్యని పెంచిన ప్రభుత్వాలను ప్రజలు గుర్తించే స్థితిలో లేరు.ఆర్థిక స్వావలంబన కంటె ఇతరుల పై ఆధారపడే ఉద్యోగాలనే గొప్పవిగా ప్రజల ఆలోచనలను పరిమితం చేశారు.

దేశంలో శరవేగంగా పెరుగుతున్న అవస్థాపన సౌకర్యాలు, శాస్త్ర సాంకేతిక ప్రగతి,సామాన్య ప్రజలు అర్థం చేసుకోవట్లేదు. వారి ఆలోచన అంతా కుల మత రిజర్వేషన్లు,నిరుద్యోగం,పేదరికం అనే ఫరిధి వరకే కట్టడి చేయగలిగాయి. ప్రాంతీయ రాజకీయ పార్టీలు, వ్యక్తి ఆధారిత పార్టీలు, అవినీతి, బంధుప్రీతి,అధికార దుర్వినియోగం, పక్షపాత వైఖరి కలిగి ఉంటాయి.

ప్రాంతీయ పార్టీల,చిన్నా చితక పార్టీల కూటముల మద్దతుతో కేంద్ర ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఇబ్బందులు తప్పవు. పచ్చి అవకాశవాద ప్రాంతీయ పార్టీల నాయకులు తమ డిమాండ్ల కోసం ఎంతటి ఘాతుకానికైనా పాల్పడిన సంఘటనలు చూశాం. అధికారంలోకి రావటం కోసం కాళ్ళబేరానికి రావడం.అధికారం చేజిక్కగానే, ఊతమిచ్చిన కేంద్ర ప్రభుత్వాలను బజారుకు ఈడ్చి రచ్చ చేసిన సంఘటనలు చూశాం. తమ సైకో సామాజిక మాధ్యమాల ద్వారా ప్రధానమంత్రి అనే గౌరవం లేకుండా ఇష్టానుసారంగా తిట్టిపోసిన ఉదంతాలు చూసాం. కాబట్టి ఇలాంటి గుంట నక్కల సహాయంతో ఏర్పడే ప్రభుత్వాలకు ఇబ్బందులు తప్పవు.

భారతదేశంలో రెండు పార్టీల వ్యవస్థ మాత్రమే ఉండాలి. ఇందుకోసం రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలి. కొన్ని సందర్భాల్లో కఠిన నిర్ణయాలకు, కఠిన పద్ధతులకు వెనుకాడకూడదు. ఎన్నికలలో ఓటింగ్లో పాల్గొనే ఓటర్లకు ప్రయోజనాలు ఒనగూడే విధంగా పథకాలు రూపొందించి, ఓటు వేయని వారికి ప్రభుత్వమిచ్చే సదుపాయాలన్నిటిని రద్దు చేసే అవకాశాలను పరిశీలించాలి. ఓటు వేయడం అనేది నిర్బంధ విధిగా రాజ్యాంగ సవరణ చేయాలి. ఇలా చేసినప్పుడు ప్రజల్లో బాధ్యత పెరుగుతుంది. అబద్ధాలను పదే పదే ప్రచారం చేస్తూ ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే పార్టీలను శిక్షార్హులుగా చేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుంది.

రుద్రోజు శ్రీనివాస్
సామాజిక కార్యకర్త, కరీనగర్
+91 94407 63351



# బిర్సాముండా విప్లవ పోరాటం చారిత్రక దృక్పథం



భూమి, అడవి, నీటి హక్కుల కోసం ఒక ధీరుడు. కొండల నాడుల్లో, కన్నీటి దారులలో, దుర్గ ముండా పుట్టాడు. బానిస బతుకులకు, బాధలకు చిహ్నంగా, బైరాగం ఎగరవేశాడు. జమీందారుల దారుణాలు, గిరిజన జీవితాలకు, గొలుసులు బిగించినప్పుడు, బిర్సా ముండా గర్జించాడు. బాణం ధరించి, బాధితులకు ధైర్యం నూరి పోశాడు. జాతి గౌరవం కోసం పోరాడిన వీరుడు. బ్రిటిష్ దాష్టికాలకు ధైర్యంగా ఎదురు నిలిచిన ధీరుడు. భారతదేశ స్వాతంత్ర పోరాటంలో గిరిజన జాతి ఖ్యాతిని చాటిన విప్లవ వీరుడు.బిర్సా ముండా, 19వ శతాబ్దపు చివరిలో, బ్రిటిష్ వలస పాలనలో అణచివేయబడిన భారతీయ గిరిజన ప్రజలకు ధైర్యవంతుడైన నాయకుడిగా ఎదిగారు. బ్రిటీష్ వారి భూస్వామ్య వ్యవస్థ, మతమార్పిడుల బెదిరింపులకు వ్యతిరేకంగా, అడవులపై తమ హక్కులను కాపాడుకోవడానికి కుండా తెగల తిరుగుబాటుకి బిర్సా ముండా నాయకత్వం వహించారు. ఈ పోరాటం భారత స్వతంత్ర సమరంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ముఖ్యంగా ఆదివాసి హక్కుల కోసం పోరాటానికి ఒక ప్రేరణగా నిలిచింది. 1875లో జన్మించిన బిర్సా, చిన్నతనంలోనే తన ప్రజల బాధలను గమనించారు. భూమి, అడవి, నీటిపై వారి హక్కులను బ్రిటిష్ ప్రభుత్వం, జమీందారులు హరించడం చూసి ఆయన చాలా బాధపడ్డారు. మత ప్రచారంతో ప్రారంభమైన పోరాటం.1890లలో, బిర్సా ఉందా తన సమాజంలోని ప్రజలను ఏకతాకి పై నడిపించటం ప్రారంభించాడు. ఒక మత ప్రచారకుడిగా మారారు. 'బిర్సా ముండా మతం' అని పిలువబడే ఒక కొత్త మతాన్ని స్థాపించారు. ఈ మతం సామాజిక సమానత, న్యాయం, స్వాతంత్ర్యం యొక్క సందేశాలను బోధించింది. గిరిజనుల భూమి హక్కులు అడవులపై హక్కులు మత స్వేచ్ఛ కోసం పోరాటానికి ఒక ఉద్యమాన్ని నడిపించాడు. 1895లో, బిర్సా ఉద్యమంగా పిలవబడే ఒక భారీ తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు. ఈ తిరుగుబాటు బ్రిటీష్ వారికి గణనీయమైన సవాల్గా నిలిచింది. తన పోరాటాన్ని మరింత తీవ్రతరం చేశారు. 'ఉల్గులాన్' అనే సాయుధ తిరుగుబాటును ప్రారంభించారు. ఈ తిరుగుబాటు బ్రిటిష్ ప్రభుత్వానికి గట్టి దెబ్బతీసింది. అయితే, బిర్సాను బ్రిటిష్ సైనికులు అరెస్ట్ చేసి జైలులో పెట్టారు. భారతదేశంలో అత్యంత గౌరవనీయమైన స్వాతంత్ర సమరయోధులలో ఒకరిగా గుర్తించబడ్డాడు. బిర్సా ముండా జార్ఖండ్ రాష్ట్రంలో ఒక ప్రముఖ చిహ్నంగా నిలిచాడు. ఆదివాసి హక్కుల కోసం పోరాటానికి ఒక నిరంతర ప్రేరణగా నిలిచాడు. అతని ధైర్యం, న్యాయం కోసం, పోరాటం అనగారిన వర్గాలకు స్ఫూర్తినిచ్చాయి. "బిర్సా ముండా"అనే పేరు భారతదేశంలోని అనేక ప్రదేశాలకు, సంస్థలకు, పేరుగా నిలిచింది.

జైలులో ఉన్నప్పుడు కూడా బిర్సా తన పోరాట స్ఫూర్తిని కోల్పోలేదు. 1900లో, కేవలం 26 సంవత్సరాల వయస్సులో, జైలులోనే ఆయన మరణించారు. బిర్సా ముండా మరణం తర్వాత, ఆయన పోరాటం ఒక స్ఫూర్తిగా మారింది. భారతదేశంలోని అనేక గిరిజన ఉద్యమాలకు ఆయన మార్గదర్శకుడిగా నిలిచారు. ఆయన ఒక గొప్ప నాయకుడు, సంఘ సంస్కర్త, మత ప్రచారకుడు. భూమి, అడవి, నీటి హక్కుల కోసం గిరిజన ప్రజల పోరాటానికి నాయకత్వం వహించారు.'బిర్సా ముండా మతం'ను స్థాపించి, సామాజిక సమానత, న్యాయం, స్వాతంత్ర్యం యొక్క సందేశాలను బోధించారు. 'ఉల్గులాన్' అనే సాయుధ తిరుగుబాటు ద్వారా బ్రిటిష్ ప్రభుత్వానికి గట్టి దెబ్బతీశారు.భారతదేశంలోని గిరిజన ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచారు.బిర్సా ముండా ఒక నిజమైన దేశభక్తుడు, ధైర్యవంతుడైన నాయకుడు. ఆయన జీవితం, పోరాటం భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా మించిపోయింది. ఈ తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది.

పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
+91 99121 97694

